ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ఐ.ఏ.ఎస్ – డాక్టర్. సి. శ్రీధర్, ఐ.ఏ.ఎస్.(2009) – ప్రైవేటు వ్యవహారాల పై Ex- ఇండియ ఆర్జిత సెలవు మంజూరు - ఉత్తర్వులు – జారీ.

సాదారణ పరిపాలన (అతి గోపనీయం .ఏ) శాఖ

జీ.ఓ.ఆర్.టి సంఖ్య:1042 తేది:09.05.2019

పరిశీలించండి:

డాక్టర్. సి. శ్రీధర్, ఐ.ఏ.ఎస్.(2009), కమిషనరు, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ మరియు రాజధాని ప్రాంతం, అమరావతి వారి ఇ- ఆఫీస్ ఫైల్ సంఖ్య. MAU61-OPES0LEVS (EL) /1/2019-COMM తేది:08.05.2019.

***

ఉత్తర్వులు :-

పై సూచికలో నివేదించిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, అఖిల భారత సర్వీసులు (సెలవు) నియమాలు, 1955, ప్రకారము, డాక్టర్. సి. శ్రీధర్, ఐ.ఏ.ఎస్.(2009), కమిషనరు, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ మరియు రాజధాని ప్రాంతం, అమరావతి వారికి, వ్యక్తిగత వ్యవహారాల పై ఫ్రాన్స్ మరియు ఇటలీ దేశములు వెళ్ళుటకు గాను, 6 రోజుల Ex-ఇండియ ఆర్జిత సెలవును తేది.13.05.2019 నుండి తేది.18.05.2019 వరకు మంజూరు చేయడమైనది. మరియు ముందరి కాలము నాటి సాధారణ సెలవులను తేది 11.05.2019 మరియు 12.05.2019 నాడు మరియు తరువాతి కాలము నాటి సాధారణ సెలవును తేది.19.05.2019 నాడు వినియోగించు కొనుటకు గాను అనుమతించడమైనది. పై సెలవు కాలంలో సదరు అధికారి భారత దేశము ను వదిలి వెళ్ళుటకు గాను అనుమతించడమైనది.

2. F.R.26 (b) (II) ప్రకారం, డాక్టర్. సి. శ్రీధర్, ఐ.ఏ.ఎస్.(2009), ను ప్రస్తుత వేతనం నందు కొనసాగిస్తూ అతను సెలవులో వెళుతున్నారని ధృవీకరించబడినది.

3. ఫ్రాన్స్ మరియు ఇటలీ దేశములు వెళ్ళుటకు అయ్యే ఖర్చును, డాక్టర్. సి. శ్రీధర్, ఐ.ఏ.ఎస్.(2009), వారి వ్యక్తిగత పొదుపు మొత్తము నుండి స్వంతముగా భరించునను విషయమును నమోదుచేయడమైనది. పై పర్యటనకు సంబంధించి దగ్గరి బంధువుల నుండి తప్ప ఏ విదేశీ ప్రభుత్వము నుండి కాని /ప్రైవేటు సంస్థ నుంచి కాని ఎటువంటి ఆతిధ్యమును స్వీకరించరాదు.

4. పై సెలవు కాలము నందు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి(CRDA), పుర పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ వారు, కమిషనరు, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ మరియు రాజధాని ప్రాంతం, అమరావతి పదవికి గాను తగిన ఇంచార్జ్ ఏర్పాట్లు చేయుదురు.

5. సెలవు నుండి తిరిగి వచ్చిన తరువాత, డాక్టర్. సి. శ్రీధర్, ఐ.ఏ.ఎస్.(2009), వారిని తిరిగి కమిషనరు, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ మరియు రాజధాని ప్రాంతం, అమరావతి గా నియమించడమైనది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ వారి ఆదేశములమేరకు మరియు వారి పేరు మీదుగా జారిచేయడమైనది)

ఎల్.వి. సుబ్రహ్మణ్యం

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

ప్రతి:-

డాక్టర్. సి. శ్రీధర్, ఐ.ఏ.ఎస్.(2009), కమిషనరు, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ మరియు రాజధాని ప్రాంతం, అమరావతి వారికి.

(త్రిప్పి చూడండి)

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి(CRDA), పుర పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ వారికి.

చెల్లింపులు మరియు ఖాతాల అధికారి, ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ.

<u>నకలు ప్రతి:</u>

ప్రధాన గణకుడు (A & E), ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి / ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ) వారల వ్యక్తిగత కార్యదర్శులు

విడి ప్రతి / స్టాక్ ఫైల్.

// ఉత్తర్వులమేరకు జారి చేయడమైనది //

విభాగాధికారి (అతి గోపనీయ)